# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 06 మే , 2025 | పేజీలు : 06




వివరాలు మెయిన్‌లో

**పైలట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి ఎంపిక : కలెక్టర్**

# రోజువారీ వేతనం రూ.700

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్గూరి నర్సింహ్మ డిమాండ్



**ప్రజాపక్షం/మునుగోడు** : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసే ప్రదేశంలో కూలీలకు కనీస అవసరాలతో పాటు అందుబాటులో ఉన్న సౌకర్యాలను కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్గూరి నర్సింహ్మ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులలో భాగంగా సోమవారం చండూరు మండలం నెర్మట గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు ఉన్న సమస్యలను కార్మిక సంఘం నేతలకు వివరించారు. అనంతరం బొల్గూరి నర్సింహ్మ మాట్లాడుతూ కూలీలు పనిచేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేక కూలీలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. పని చేసే ప్రదేశంలో మంచినీరు ,టెంట్ ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు తదితర సౌకర్యాలను వెంటనే అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కూలీలకు పార ,గడ్డపార తట్ట వంటి పనిముట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కూలీకి సంవత్సరానికి 200రోజుల పనిదినాలు కల్పించి రోజువారి కూలీ 700రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని చేసే ప్రదేశంలో పోటో స్కానింగ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ జీతాలను వెంటనే చెల్లించాలని, అదే విధంగా పెండింగ్‌లో ఉన్న కూలీల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు ఎండి జానిమియా , ప్రధాన కార్యదర్శి చెడుబుద్ధి ఊషయ్య, చండూరు మండల కార్యదర్శి ఇరిగి సంజీవ , నాయకులు బండమీది వెంకన్న , డి.అండాలు,ఎస్ సరస్వతి , బి.లక్షమ్మ , ఎం.సుగుణమ్మ ,కడారి చంద్రయ్య ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

**పని ప్రదేశాలలో ఫొటోస్ స్కానింగ్ విధానాన్ని ఎత్తివేయాలి**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులలో కూలీలకు పని ప్రదేశాలలో ఫొటోస్ స్కానింగ్ విధానాన్ని ఎత్తివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్గూరి నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక ఉపాధి హామీ కూలీలు నానా అవస్థలు పడుతున్నారని పని ప్రదేశాలలో మంచినీరు టెంట్ సౌకర్యం,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్టు తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జాన్మియా, మండల నాయకులు రేవల్లి అంజ య్య, దుబ్బ వెంకన్న, కురుమూర్తి సైదమ్మ, దుబ్బ భాగ్యమ్మ,పారిజాతమ్మ,చాపల ప్రమీల, యాదమ్మ,పద్మ, జయమ్మ పాల్గొన్నారు.



## జానయ్యకు మాతృవియోగం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పాలకవీడు సిపిఐ మండల కార్యదర్శి, సిపిఐ జిల్లా కమిటి సభ్యులు ముల్ల జానయ్య మాతృమూర్తి ముల్ల సంతోషమ్మ అనారోగ్యంతో గుండెబోయిన గూడెంలో మృతి చెందారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు ఆమె మృతదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. కడు పేదరికంలో పుట్టిన కుమారులను ప్రయోజకులు చేయడంలో సంతోషమ్మ చాల కష్టపడి పనిచేసిందన్నారు. సమాజం కోసం ఉపయోగపడే ముల్ల జానయ్య లాంటి కమ్యూనిస్టు నాయకుడికి జన్మనిచ్చిందని కొనియాడారు. అనంతరం ముల్లజానయ్యను పరమార్శించి సంతాపం వ్యక్తంచేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు కత్తి శ్రీనివాస రెడ్డి, అమరారపు పున్నయ్య, యల్లబోయిన సింహాద్రి, చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, పరికే భరత్ తదితరులున్నారు.

## వడదెబ్బ సోకి దోటి నర్సింహ్మ మృతి



**ప్రజాపక్షం/చండూరు:** సిపిఐ చండూరు మండల కార్యవర్గ సభ్యుడు దోటి వెంకన్న తండ్రి దోటి నర్సింహ్మ ( (80) సోమవారం మధ్యాహ్నం వడదెబ్బ సోకి మృతి చెందారు. దోటి నర్సింహ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్పరాజు రామలింగయ్య , సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ ,పార్టీ నాయకులు చండూరులో నర్సింహ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు , బరిగెల వెంకటేశ్ , బండమీది వెంకన్న, సిహెచ్ ఊషయ్య, గంట రమేష్ , పెరిక శంకర్ , దోటి యాదయ్య, భూతరాజు దేవదాస్ , దోమల శ్రీను, ఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

### శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్





**ప్రజాపక్షం/డిండి:** దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, మాజీ సర్పంచ్ విజేందర్‌రెడ్డి, సిపిఐ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, అంతిరెడ్డి, రాంరెడ్డి, నారయ్య, శ్రీను, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్**

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం ముదుదండ్ల గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి, ఈదమ్మ తల్లి, ఆంజనేస్వామి ధ్వజస్తంభ సహిత, గ్రామ బొడ్రాయి(నాభిశిల) విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఎల్‌ఏ బాలునాయక్‌ను గ్రామ నాయకులు సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చందంపేట మండల ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరాకున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, బద్యానాయక్, సిరాజ్‌ఖాన్, సర్వయ్య, గోవింద్, నరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కృష్ణయ్య, సురేష్, నారాయణ, మున్నయ్య, హరికృష్ణ, సేవ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ఆయన వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించి మాట్లాడారు. ఈ శిక్షణ శిబిరంలో కబడ్డీ, వాలీబాల్, అల్లికల్లు డాన్స్ నేర్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని 11 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఇఒ లావూరి బాలు, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, అంతర్జాతీయ క్రీడాకారిణి మౌనిక, ఉపాధ్యాయులు వెంకటరత్నం, పుష్పలత, సైదయ్య, సోమయ్య పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం

**ప్రజాపక్షం/కోదాడ:** సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోవింద నవీన్ తెలిపారు. సోమవారం కోదాడ పట్టణంలోని వారి కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా జాయింట్ సెక్రటరీగా షేక్ అమీర్ పాషాను నియమించి నియామకపత్రాన్ని అందజేశారు. సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాంటిందని సామాన్యుడికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా కార్యకర్తలు పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేలా చూసి అవినీతి రహిత సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పర్యాటకులపై దాడి అమానుష చర్య



**ప్రజాపక్షం/చివ్వెంల:** జమ్ముకాశ్మీర్ పహాల్గలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుష చర్య అని, భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులపై తక్షణమే చర్య తీసుకోవాలని బిజేపి మండల అధ్యక్షులు మాధవరం అనిల్‌రావు అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో భారత్‌లో నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులు తక్షణమే ఇక్కడ నుండి వెళ్లిపోయేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వాన్ని మద్దతుగా అనేక దేశాలు భారత్‌కు మద్దతుగా పిలుస్తున్న మాట వాస్తవమేనని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడు లేని విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు ధారవత్ శ్రీనివాస్‌నాయక్, జంపాల వెంకటేశ్వర్లు, పేర్యాల లక్ష్మణరావు, రమాత్ మగ్తనాయక్, జానయ్య, శ్రీనివాస్, భరత్ పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** ఆయిల్‌ఫామ్ పంట ద్వారా రైతులకు ఎకరాకు 50 మొక్కలు రాయితీపై ప్రభుత్వం ఇస్తుందని సూర్యాపేట ఉద్యానశాఖ అధికారి స్వాతి అన్నారు. సోమవారం మండలంలోని కాసరాబాద్ గ్రామ యువరైతు ఏశబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అంతర్ పంటగా వేరుశనగ, జొన్న, కంది పంటలను వేసి అధిక లాభాలు పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి కంపెనీ పుడ్ లిమిటెడ్ జూనియర్ మేనేజర్ శశికుమార్, క్షేత్ర సహాయకులు సుధాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## బిహార్ కూలీలు నమ్మకంగా ఉండి పనిచేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** బీహర్ హమాలీలు కలిసికట్టుగా ఉండి రైతులు వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా పనిచేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో మార్కెట్ కమిటి చైర్మన్ వేణారెడ్డిని బీహర్ హమాలీలు ఘనంగా సన్మానించారు. ఇతర రాష్ట్రాల నుండి 300 మంది హమాలీలు రమేష్ ఆధ్వర్యంలో వచ్చి ఐకెపి, రైస్ మిల్లులు, వ్యవసాయ మార్కెట్ పనిచేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ ఉన్న హమాలీలు కూడా పోటీతత్వంలో ముందుండి పనిచేయాలని, రైతులు పండించే పంటను ఎగుమతి, దిగుమతి చేస్తూ అందరికి అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే నాకు తెలియపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ మాడుగుల రుక్మాదర్, మేస్త్రీ రమేష్‌శర్మ, రూదల్, మనోజ్, అజయ్, అనిల్, పవన్, హసిక్, ప్రకాశ్ జాదవ్, పిసిల్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫైరవీలతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/కోదాడ:** ఉద్యోగ విరమణ పొంది ఏడాదికాలం పూర్తయిన నేటి వరకు ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయకపోవడం బాధకరమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాద్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కోదాడ ఎస్‌టివో కార్యాలయ ఆవరణలో నిరసన తెలిపి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసి కుటుంబ బాధ్యతలు, అనారోగ్యాలతో బాధపడుతున్న రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కాగా ఏడాదికాలం నుంచి బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్న వారికిమంజూరు చేయకుండా, ఇటీవల రిటైర్డ్ ఐన ఉపాధ్యాయ సంఘ నాయకులమని చెప్పుకునే వారు మరికొందరు దొడ్డి దారిన బెనిఫిట్స్ మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు. అక్రమంగా బెనిఫిట్స్ మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫైరవీల ద్వారా అక్రమంగా లబ్ధిపొందిన వారి నుండి రికవరి చేసి సీనియార్టి ప్రాతిపదికన బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌టివోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరామయ్య, గోవిందరావు, మేకల సుధాకర్‌రావు, తెల్లాకుల నాగేశ్వరరావు, గోపి, సిరంగి నర్సింహరావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను తరలిస్తున్న కంటైనర్లను సీజ్ చేయాలి



**ప్రజాపక్షం/చివ్వెంల:** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం అక్కలదేవి గూడెం గ్రామ శివారులో 365బిబి ఖమ్మం బైపాస్‌రోడ్డు పక్కన ఆదివారం రాత్రి వ్యర్థాలను పోస్తున్న రెండు కంటైనర్లను గ్రామస్తులు పట్టుకుని చివ్వెంల పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. పోలీసులు వీటిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జాతీయ రహదారి రోడ్ల వెంట ఉన్న గ్రామ ప్రజలు దుర్గంధంతో బాధపడుతున్నారని, ఈ వ్యర్థాలు రోడ్ల వెంట పోస్తున్నడంతో భూగర్భజలాలు కలుషితమవుతున్నాయని, శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టుబడిన కంటైనర్లను తప్పించడానికి ప్రభుత్వ అధికారులతో పాటు రాజకీయ నాయకులు విశ్వప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా పొల్యుషన్‌బోర్డు అధికారులు, పర్యావరణ శాఖ అధికారులు ఈ విషయాన్ని సుమోటోగా స్వీకరించి వ్యర్థాలను గ్రామ సమీపంలో పోస్తున్న వాహనాలను సీజ్ చేసి వాటిని సప్లై చేస్తున్న కంపెనీలను మూసివేసి అందుకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మండలంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పేర్కపోయిన ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. సోమవారం మండలంలోని కస్తాల , గుండ్రపల్లి, బంగారిగడ్డ ,పుల్లెంల గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ నారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కుంటిసాకులతో ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెట్టవద్దని ధాన్యం కొనుగోలు నిర్వహకులను హెచ్చరించారు. కొనగోలు కేంద్రాలలో దాదాపు 60 టన్నుల ధాన్యం ఎందుకు పేరుకుపోయిందని ప్రశ్నించారు. సమస్యల ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. 20 రోజులైన ధాన్యంను కొనుగోలు చేయడం లేదని రైతులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే ధాన్యంను కొనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, కాంగ్రేస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు , నల్పరాజు రామలింగయ్య , తలారి నర్సింహ్మా, నిర్వాహకలు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి విద్యుత్ స్టేషన్ పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాల తీగలకు విద్యుత్ సరఫరాకు ఆటంకంగా ప్రమాదకరంగా చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున, 12 కేవి లైన్ల మరమ్మతులు చేస్తున్నందువలన భూదాన్ పోచంపల్లి, రేవనపల్లి గ్రామాలలో మంగళవారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12 :30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్ కో ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని అధికారులకు సహకరించాలని కోరారు.

## 24, 25 బొడ్రాయి పండుగ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఈనెల 24, 25 తేదిలలో కొండమల్లేపల్లి గ్రామ నాభిశిల(బొడ్రాయి) తృతియ వార్షికోత్సవంను నిర్వహించనున్నట్లు సోమవారం శ్రీ సీతారాంచంద్రమౌళీశ్వర ఆలయంలో జరిగిన బొడ్రాయి ఉత్సవ కమిటి సమావేశంలో గ్రామ పెద్దలు నిర్ణయించారు. 24న శనివారం రోజు పూజా కార్యక్రమం, అభిషేకం, హోమం, అన్నదానం నిర్వహిస్తామని అన్నారు. 25న ఆదివారం బోనాల సమర్పన ఉంటుందని నిర్ణయించారు. ఇట్టి కార్యక్రమంకు గ్రామ ప్రజలందరూ సహకరించి బొడ్రాయి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బొడ్రాయి ఉత్సవ కమిటి నిర్ణయించింది.

## సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సిఎం రిలీఫ్ పండ్ ఇస్తుందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం పటేల్ రమేష్‌రెడ్డి నివాసంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు కొండంత అండ అని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి బరోసా కల్పిస్తోందని అన్నారు. సిఎం రిలిఫ్ పండ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 15 నెలల్లోనే 1000 కోట్ల సిఎం రిలీఫ్ పండ్ నిధులను ఇచ్చిందని అన్నారు. 11 మంది లబ్ధిదారులకు 4లక్షల 47 వేల రూపాయలను మంజూరు చేసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానం

**పజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** మండలంలోని దుగ్యాల తెలంగాణ ఆదర్శ పాఠశాల , కళాశాలలోనికి 2025/2026 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరానికి పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని విద్యార్థుల నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానచార్యులు నకిరేకంటి శ్రీనయ్య తెలిపారు.కళాశాలలో ఇంటర్ పదమ సంవత్సరంలో బైపీసీ, ఎంపీసీ,సిఇసి,ఎంఈసి గ్రూపులు ఉన్నాయని తెలిపారు.ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉంటాయని తెలిపారు.పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.పదవ తరగతిలో వచ్చిన మార్కులు ఆధారంగా ఎంపిక జరుగుతుందని ఆంగ్లంలో బోధన ఉంటుందని తెలియజేశారు.ఎలాంటి దరఖాస్తు ఫీజు లేదని తెలిపారు.అదేవిధంగా ఈసారి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి దరఖాస్తు ఫామ్ నింపి అందజేయాలన్నారు. అమ్మాయిలకు మొదటి సంవత్సరంలో హాస్టల్ వసతి ఉంటుందన్నారు.విద్యార్థిని విద్యార్థులకు ఐఐటి, త్రిబుల్ ఐటీ మరియు నీట్ కు ప్రత్యేకమైన పోటీ పరీక్షల కొరకు తరగతులు నిర్వహించి మెటీరియల్ పంపిణీ చేస్తామన్నారు.దరఖాస్తులు ఈనెల 5 నుండి 20 వరకు ఆన్లైన్ ద్వారా సేకరించినట్లు తెలిపారు.



# మల్లన్న పండుగలో పాల్గొన్న సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/మోటకొండూరు** : మోటకొండూరు మండలంలోని మెడికుంటపల్లిలో జరుగుతున్న మల్లన్న స్వామి పండుగలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికుంటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పన్నాల బుచ్చిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం మోహన్ రెడ్డి, నెమ్మని సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుణి రఘునాథరాజు,మండల కాంగ్రెస్ నాయకులు బాల్ద రామ కృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు, పసల ప్రదీప్ పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇంటిసామాగ్రి దగ్ధం



**ప్రజాపక్షం/మునగాల:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇంటిలోని సామాగ్రి పూర్తిగా దగ్ధమైన సంఘటన బరాఖత్‌గూడెం గ్రామంలో శ్రీనివాసనగర్ తండాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మండల పరిధిలోని బరాఖత్‌గూడెంలోని శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన గంటపంగు సైదమ్మ వికలాంగురాలు ఒంటరిగా ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో టివి, ఫ్రిజ్, వంటసామాగ్రి, దుస్తులు పూర్తిగా దగ్ధమైనట్లు బాధితురాలు పేర్కొంది. దీంతో సుమారు 70వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని కోరారు.

# ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌కు సన్మానం

**ప్రజాపక్షం/మునగాల:** విధి నిర్వహణలో నిజాయితీగా పనిచేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం, డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ చేస్తున్న సేవలకు గానూ కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుండెపంగు రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. చెడుమార్గంలో పయనిస్తున్న యువతను ఎస్ఐ వారికి అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఎస్ఐని సన్మానించిన వారిలో ఫాస్టర్ ఇస్మాయిల్, మందా ఏసుపాదం, రవీందర్ తదితరులున్నారు.



# రోహింగ్యాలను దేశం నుంచి పంపించాలి

**ప్రజాపక్షం/భువనగిరి** : పెహల్గాంలో అమాయక యాత్రికులపై ఉగ్రవాదులు జరిపిన మారణకాండ విషయంలో భారతదేశ ప్రభుత్వం అక్రమంగా పాకిస్థాన్ రోహింగ్యాలను దేశం నుంచి పంపించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసినట్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ చెప్పారు. భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ (ఎస్‌హెచ్‌ఓ) స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి అక్రమ వలస రోహింగ్యాలను తరిమి వెయ్యాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో కూడా ఉపాధి పేరుతో పట్టణంలోని పలు ప్రాంతాలలో నివాసం ఏర్పాటు చేసుకొని సుమారు 4000 నుండి 5000 వరకు ఉన్నారన్నారు. అలాగే అక్రమంగా మదర్సాలలో ఆశ్రయం పొందుతున్నటువంటి వారిని గుర్తించి చట్టపరమైన తగు



చర్యలు తీసుకొని పంపించి వేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నరాల శ్రీనివాస, పాదరాజు ఉమా శంకర్ రావు, నీలం రమేష్, పుల్కం రాములు, కొల్లోజు శ్రవణ్, ఏనుగు సతీష్ రెడ్డి, మహమ్మద్, పురం పరమేష్, మట్ట వేణుగోపాల్, యాట వెంకటేష్, రత్నపురం శ్రీశైలం, ఎదగాని సంతోష్, కనుకుంట్ల రమేష్, కొలిచేలిగా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మే 9, 10 కేరళలో మహిళా కూలీల జాతీయ సదస్సుకు తరలిరండి : పద్మ

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : మే 9, 10 తేదీలలో కేరళ రాష్ట్రంలోని మల్లాపురం పట్టణంలో జరుగుతున్న మహిళ వ్యవసాయ కూలీల జాతీయ సదస్సులో మహిళా కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళా కూలీల సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ మహిళలు అన్ని రంగాలలో వివక్షత గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మహిళలకు ఎన్ని చట్టాలు ఉన్నా రోజురోజుకు మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు హత్యలు,



అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, గ్రామంలోని వ్యవసాయ కూలీలు అంతరి సత్తమ్మ, మాధవి, సువర్ణ, స్వాతి, కవిత, బొమ్మ కంటి బాలమణి, కొండ పోచమ్మ, అందె అఖిల పాల్గొన్నారు.

# అరుణోదయ రామారావు అమరత్వం స్ఫూర్తిదాయకం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** అరుణోదయ అణిముత్యం, ప్రజల సాహిత్యం, ప్రజల పాట కోసం సమ సమాజం కోసం ప్రాణాలర్పించిన కామ్రేడ్ అరుణోదయ రామారావు ప్రాణత్యాగం గొప్పదని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్ అన్నారు. సోమవారం అరుణోదయ రామారావు 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. నక్సల్ బరి, శ్రీకాకుళ పోరాటాలు, ఇందిరగాంధీ ఎమర్జెన్సీ తదనంతర కాలంలో రామారావు సాహిత్యంపై చేసిన కృషి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో ఎంఎల్ పార్టీల నాయకత్వంలో బహిరంగ సభలు జరిగితే అరుణోదయ రామారావు వస్తున్నాడు అంటే ఆయన పాట కోసం ఎంతదూరం నుండి వచ్చేవారని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో ప్రజల్ని ఉద్యమాల్లోకి తీసుకరావాల్సిన బాధ్యత నేటితరం యువతపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంటా నాగయ్య, కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, పుప్పాల వీరన్న, సుబాన్, రవికుమార్, యాకయ్య, సామ నర్సిరెడ్డి, బొల్లె వెంకన్న, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలకు పర్మీషన్ లేదు, విద్యార్థులను చేర్పించి మోసపోవద్దు

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలకు ఏలాంటి పర్మిషన్ లేదు, ఆ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి తల్లిదండ్రులు మోసపోతున్నారని, కార్పొరేట్ విద్య పేరుతో రంగురంగుల బ్రోచర్లతో ఐపిఎల్, ఐఐటి, స్పార్క్ బ్యాచ్ అనే వివిధ రకాల పేర్లతో పర్మిషన్ లేకుండానే తల్లిదండ్రులను మోసం చేస్తూ దేవరకొండ ప్రాంతంలో విద్యను వ్యాపారం చేయడానికి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం శ్రీ చైతన్య యాజమాన్యం ఇప్పటికే అడ్మిషన్లు చేస్తున్నారని, ఈ పాఠశాల ఓపెనింగ్ పర్మిషన్ ఫైల్‌ను వెంటనే జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు తిరస్కరించాలని ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కార్యదర్శి బుడిగ వెంకటేష్ సోమవారం డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఈ పాఠశాల పర్మిషన్ ఫైల్ ముందుకు కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజేష్, చరణ్, సుందర్, గణేష్, మనోహర్, ఆంజనేయులు, శ్రీకాంత్, యశ్వంత్, కార్తీక్, ఏసోబ్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.




# సిబిల్ స్కోర్ ఉంటేనే రాజీవ్ యువ వికాసానికి అర్హులు అనడం సరికాదు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్‌తో ముడి పెట్టడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు ఎగ్గొడుతున్న పారిశ్రామిక వేత్తలకు, బడా బాబులకు, కాంట్రాక్టర్లకు బ్యాంకులు, ప్రభుత్వాలు వత్తాసు పలుకుతూ వారు దొంగలు అని తెలిసినా వారు అడిగిందే తడవుగా వందల కోట్లను ఎలాంటి పూచికత్తు లేకుండా రుణాలు ఇస్తున్నప్పుడు బడుగు, బలహీనవర్గాల వారికి రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు కొర్రీలు పెట్టడం సబబుకాదన్నారు. అంతేకాకుండా గతంలో తీసుకున్న వ్యక్తిగత రుణాలకు ప్రభుత్వం ఇప్పుడు యువ వికాసం ఇచ్చే రుణాలకు మెలిక పెట్టే ఆలోచనను మానుకోవాలన్నారు.

# ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/గుండాల**; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నేటి కాలంలో ప్రతి పౌరునికి ఆధార్ తప్పనిసరి అయిన నేపథ్యంలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు అందించించే ప్రతి ఒక్క పథకానికి తప్పని సరిగా ఆధార్ కావడంతో మండల వ్యాప్తంగా ఒకే ఒక్క ఆధార్ కేంద్రం ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి సులభంగా ఆధార్ కార్డులను అందించిన నేపథ్యంలో ఇప్పుడు కూడా అదే విధంగా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆధార్ కార్డులను మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆధార్ సకాలంలో అందక పోవడంతో చాలా వరకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఇప్పటికైన అధికారులు స్పందించి మండలంలో ఆధార్ కేంద్రాల సంఖ్యను పెంచాలని కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం



**ప్రజాపక్షం/మోటకొండూరు** : ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో కోనుగోల్లు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో కొనుగోల్లు వేగవంతం చేయాలని మోటకొండూరు తహసీల్దార్ నాగ దివ్య అన్నారు. ఆమె సోమవారం మండలంలోని దిలావర్పూర్, ఇక్కుర్తి, మాటూరులలోని పిపిసి కేంద్రాలను పరిశీలించారు. గేట్ రిజిస్టర్, ట్యాబ్ ఎంట్రీని నిర్వహించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మంచినీరు, నీడ సౌకర్యములు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా సిబ్బంది చూడాలని ఆదేశించారు.

# రైతులకు అవగాహనా సదస్సులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ మవసాయం విశ్వవిద్యాలయం నుండి రైతులకు అవగాహన కల్పించడానికి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు డా.ఇందుదర్ రెడ్డి డా.ప్రసూనలు రైతులకు తగు సలహాలు సూచనలు కల్పించారు. ఈ సందర్భంగా పంటల్లో తక్కువ యూరియ వాడకం, రసాయనాల వాడకం, సాగు వీటిని ఆదా చేయడం, పంట మార్పిడి పర్యావరణాన్ని కాపాడటం వంటి అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, యాదగిరిగుట్ట ఏడీఏ శాంతి నిర్మల, తుర్కపల్లి వ్యవసాయాధికారి ఉమా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ పట్టు నాయక్, పిఏసీఎస్ డైరెక్టర్ దుంబాల రామచంద్రయ్య, ఏఈఓలు పృధ్వీరాజ్, దివ్య, జెస్సి, తిరుమల రావు, కావ్య, రాకేష్ తుర్కపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.



# పదేళ్ల పాటు అసమర్థత పాలన సాగించిన బిఆర్ఎస్

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**





**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** బీఆర్ఎస్ పదేళ్ల పాటు అసమర్థత పాలన సాగించిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని కోరట్లగూడెం లో కాంగ్రెస్ సేవా దళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు నివాసంలో సన్న బియ్యం తో అందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రజాపాలన నడుస్తుందని అన్నారు. పదేళ్ల పాటు అసమర్థత పాలన సాగించిన బీఆర్ఎస్ విమర్శించటం హాస్యస్పదంగా ఉందని అన్నారు. ఇప్పుడు ఉన్నది పేదల ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేస్తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ. కేంద ్రంసహాకరించకపోయిన కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కోటి మందికి సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. రేషన్కార్డులను త్వరలోనే అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం కు కనువిప్పు కలిగేలా ఇందిరమ్మ పాలన ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడ్డారు...ఎన్నికలలో చెప్పిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలుచేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని సూచించారు. 16 నెలలోనే అనితర సాధ్యమైన పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాయల నాగేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, యడవల్లి నాగరాజు, హనుమంతరావు, జెర్రిపోతుల సత్యానారాయణ, మార్తి కోటి, గట్టిగుండ్ల విజయ్, కడియాల నరేష్, కణతాల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# మే 16 వరకు బోనకల్ మండలంలో రెవెన్యూ సదస్సు

**-రెండు బృందాలతో 22 గ్రామాల్లో సదస్సులు**
**-అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు క్రింద జిల్లాలోని బోనకల్ మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 16 వరకు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మంజిల్లాలోని బోనకల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మండలంలో రెండు బృందాలను ఏర్పాటు చేసి 22 గ్రామ పంచాయతీల్లో ఒక రోజు చొప్పున ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెవెన్యూ సదస్సులు జరిగేలా షెడ్యూల్ రూపొందించడం జరిగిందన్నారు. బోనకల్ తహసీల్దార్ ఎ. పూర్ణచందర్‌రావు ఆధ్వర్యంలో టీమ్ 1, మే ఐదున గార్లపాడులో రెవెన్యూ సదస్సు నిర్వహించగా మే ఆరున తూటికుంట్ల, మేఏడున రామాపురం, మే ఎనిమిదిన బోనకల్, మే తొమ్మిదిన చొప్పకట్లపాలెం, మే 10న చిరునోముల, మే 11న ఎల్. గోవిందాపురం, మే 12న లక్ష్మి పురం, మే 13న రావినూతల, మే 14న ముష్టికుంట్ల, మే 15న ఆళ్లపాడు, మే 16న గోవిందాపురం ఎ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. మధిర తహసీల్దార్ ఆర్. రాంబాబు ఆధ్వర్యంలో టీమ్ 2, మే ఆరున సీతానగరం, మే ఏడున జానకిపురం, మే ఎనిమిదిన పెద్దబీరవల్లి, మే తొమ్మిదిన నారాయణపురం, మే 10న మోటమర్రి, మే 11న కలకోట, మే 12న రాయన్నపేట, మే 13న రాపల్లి, మే 14న బ్రాహ్మణపల్లి, మే 15న చిన్నబీరవల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు ఈసదస్సులో పాల్గొని తమ భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు సమర్పించాలని ఆయన తెలిపారు.

# ప్రతి రైతుకూ గుర్తింపు కార్డు

**-11 అంకెలతో ప్రత్యేక నెంబర్ కేటాయింపు**
**-ఫార్మర్ రిజిస్ట్రీని పరిశీలించిన**
**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**





**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** కేంద్ర ప్రభుత్వ చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్యను కేటాయించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం క్లస్టర్‌లో ఫార్మర్ ఐడి రిజిస్ట్రీ కార్యక్రమంలో భాగంగా రైతు రిజిస్ట్రేషన్ ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల యూనిక్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు. వారికి ఉన్న భూమి రకం, సాగు, వ్యక్తిగత వివరాలను డిజిటల్ రూపంలో ప్రభుత్వం నమోదు చేస్తుందన్నారు. మే ఐదు నుంచి జూన్ ఐదు వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ విప్లవం రానుందన్నారు. ఫార్మర్ ఐడి అనేది రైతులకు అందించే డిజిటల్ గుర్తింపు కార్డు అని దీనిని ఆధార్ కార్డుతో లింక్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ 11 అంకెల ఐడిలో రైతు పేరు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, పట్టాదారు పాసు పుస్తకం వివరాలు, భూమి రకం, సర్వేనెంబర్లు, సాగు చేసిన పంటలు పూర్తి సమాచారం నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఐడి ద్వారా రైతు వివరాలను ఒక క్లిక్‌తో తెలుసుకోవచ్చునని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి, సాయిల్ హెల్త్ కార్డు, ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు ఈ ఐడి తప్పనిసరి కానుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు బీమా పథకాలకు ఈ ఫార్మర్ ఐడి అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచించిందని ఆయన తెలిపారు. రైతులు విధిగా ఏఈవోల వద్దకు వచ్చి ఆధార్‌తో పాటు లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలతో ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని కోరారు. ఫార్మర్ ఐడిలో రైతు వివరాల నమోదును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో బాలాబత్తుల శిరణ్మయి, రైతులు పాల్గొన్నారు.

# రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యంలో ప్రభుత్వ హస్పిటల్ లో నిర్వహించారు. సోమవారం స్థానిక హాస్పిటల్ లో రోగులకు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లు వెంకన్న, రాయపూడి నవీన్, నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, లక్కం ఏడుకొండలు, గట్టికుండ్ల విజయ్, కడియా నరేష్, గొలుసు పవన్, మల్లయ్య, కొడిరెక్క వినోద్, అనంతు సత్యనారాయణ, ముక్కంటి, సాయినవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గర్జించిన ఎర్ర దండు




**ప్రజాపక్షం/ములకలపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో రేవతి, ఏఓ అరుణ్‌కుమార్‌లకు మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రకు పూనుకున్నాదని అన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మెచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ కాలువ పనులు పూర్తి చేసి ముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగు భూములకు సాగు నీరు అందించిన తర్వాతనే ఇతర జిల్లాలకు సాగు నీరు తరలించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పోడియం వెంకటేశ్వర్లు, గౌరీ నాగేశ్వరరావు, ఊకంటి రవికుమార్, మాలోతు రావుజ, నిమ్మల మధు, గొగ్గల ఆదినారాయణ, మంచాల సారయ్య, గోపగాని లక్ష్మి నరసయ్య, బైరు ప్రసాద్, వర్స శ్రీరాములు, కీసర వెంకట్రారావ్, సున్నం శ్రీను, పద్ధం తిరుపతమ్మ, బుగ్గ వెంకట్ నర్సమ్మ, దేవేందర్, రాఘవయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణ శిబిరం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థుల శారీరక మానసిక వికాసాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో ఈనెలలో ఉచిత వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి అన్నారు. మండలంలోని మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ పాఠశాలలో ఈనెల 5వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఈ వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, ఈ తరగతులను 6 నుండి 9 తరగతి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు, వేసవి సెలవులకు పలు ప్రభుత్వ హాస్టల్స్ నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు ఈ తరగతులు నిర్వహిస్తామని ఇందులో విద్యార్థిని విద్యార్థులకు రెండు రోజులు ఇండోర్ గేమ్స్, రెండు రోజులు తోట పని విత్తనాల సేకరణ, రెండు రోజులు చిత్ర నైపుణ్యము, ఒక రోజు పేపర్ క్రాఫ్ట్, రెండు రోజులు వైజ్ఞానిక ప్రయోగాలు, రెండు రోజులు ఇష్టమైన క్రీడలు, మూడు రోజులు కంప్యూటర్ శిక్షణ, చివరి రోజు శిక్షణ తరగతులలో నైపుణ్యం చూపిన విద్యార్థులను ప్రోత్సహించడం బహుకరణ లాంటివి ఈ 15 రోజుల శిక్షణ తరగతులు జరుగుతాయని అన్నారు. ప్రతి రోజు 20 నిముషాలు యోగ, పది నిమిషాలు మానసిక ప్రశాంతత, ఒక గంట నీతి కథలు లాంటివి చేయిస్తామని ఈరోజు సుమారుగా 30 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు మీ పిల్లలను ఈ శిక్షణ తరగతులకు చేర్పించే విధంగా చూడగలరని ప్రతి రోజు తరగతి అనంతరం పిల్లలకు స్నాక్స్ ఇచ్చి ఇళ్ల పంపించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, పంచాయితీ సెక్రటరీ సైదులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు



**ప్రజాపక్షం/ఇల్లెందు:** మండలంలోని కట్టుగూడెం పాత పెంకు ఫ్యాక్టరీలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో దాడి చేసి అరెస్టు చేశారు. పక్కా సమాచారంతో దాడి చేయగా పేకాడుతున్న ఎనిమిది మందిని అక్కడే అరెస్టు చేశామని ఒకరరు పరారీలో ఉన్నారని, వారి నుంచి రూ.40వేలు నగదు, 8సెల్‌ఫోన్లు, ఒక కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు 9మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, పేకాట ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**






**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మంత్రుల పర్యటనలో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాథపాలెం బైపాస్ రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేస్తున్నారని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్ట్యా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాథపాలెం బైపాస్ రోడ్డు వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సభా స్థలి, సౌండ్ సిస్టం, సరిపడ కుర్చీలు, టెంటు, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటనలో నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రులు సందర్శిస్తారని ఆ తర్వాత మెడికల్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేసి కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. సంబంధిత అధికారులు పూర్తి సమాచారం తో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తనిఖీ చేశారు. ప్రధాన ఆసుపత్రుల్లోని క్యాజువాలిటీ, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నస్టిక్ సెంటర్, దోబీ మిషనరీష్, ఎంపిహెచ్‌డబ్ల్యూ ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతి గృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురి ప్రక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. దవాఖానాకు వచ్చే వాహనాల పార్కింగ్, ఆసుపత్రి ప్రధాన గేటు బయట వాహనాల రద్దీ నియంత్రణ తదితర విషయాలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాలు, నిర్వహణ గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రి నిర్వహణ పక్కా ఉండాలన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా సూచికలు ప్రదర్శించాలన్నారు. మరుగుదొడ్ల మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజేశ్వరరావు, సహాయ కమిషనర్ షఫీవుల్లా, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్‌కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం తరుగుతో రైతుల రాస్తారోకో



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజరు ఐకెపి కొనుగోలు కేంద్రంలో గత కొద్ది రోజులుగా లారీలు రాక, గోని సంచులు లేక తూర్పార పట్టిన కూడా తరుగు మూడు కేజీలు తీస్తున్నారని అభ్యంతరంతో రైతులు ఆగ్రహాన్ని గురై ఐకెపి ఏపిఎంకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని, లెక్కలేని తనంగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని అతనిపై చర్య తీసుకోవాలని కోరుతూ జాతీయ రహదారిపై సోమవారం ఉదయం సమయంలో రైతులు రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గోన సంచులు కొరత లారీలు కొరత తూర్పార పట్టిన కూడా ధాన్యంలో మూడు కేజీలు తరుగు తీస్తూ రైతులను మిల్లర్లు దోపిడీ చేస్తున్న ఫిర్యాదు చేసినా కూడా ఐకెపి ఎపిఎం పట్టించుకోవడంలేదని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు ఎస్ఐ హరిత ఏపిఎం రాంబాబు కు ఫోన్ చేసి రాస్తారోకో వద్దకు రప్పించి సమాధానం చెప్పించారు. అయినా కూడా ఏపిఎం డౌన్ డౌన్ నిర్లక్ష్య వైఖరి నశించాలి అంటూ ఆగ్రహించిన రైతులు ఆగకుండా ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకి, నరసింహారావు ,ఆనందు, శ్రీను, వీరయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు సందర్శన



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు కళ్యాణ్ కృష్ణయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు సరిగ్గా జరగటం లేదని, అకాల వర్షాలకు ధాన్యం తడిసి పాడైపోతుందని, గన్ని బ్యాగ్స్ కొరత ఉందని, లారీలు రావడం లేదని తదితర సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఉండటం వలన ఇతర వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నారని, తరుగు పేరుతో మిల్లర్లు ఒక్కో బస్తాకు రెండు మూడు కేజిలు ఇస్తే తీసుకుంటామని చెబుతున్నారని ఆరోపించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సివిల్ సప్లయి డిటి, తల్లాడ తహశీల్దార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా వెంటనే గన్ని బ్యాగ్స్ పంపిస్తామని, లారీలు ఈరోజే పంపిస్తామని, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మండల వ్యాప్తంగా రైతులను సమీకరించి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రైతు సంఘం మండల నాయకులు ఐలూరి రామిరెడ్డి, కట్ట దరగయ్య, జనార్ధన్, కృష్ణారెడ్డి, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**ప్రజాపక్షం/ఇల్లెందు:** ఇల్లెందు ఆర్టీసీ డిపోలో సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య రెండు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేసవి సెలవుల నేపథ్యంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఓ బస్సు కొత్తగూడెం నుంచి పాల్వంచ ద్వారా మణుగూరుకు, మరో బస్సు కొత్తగూడెం నుంచి సత్తుపల్లికి నడపనున్నట్లు తెలిపారు. అనంతరం కొంత దూరం బస్సులో ప్రయాణించారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, డిపో కంట్రోలర్, ఆర్టీసీ సిబ్బంది, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన మర్రి మురళి, బింగి మత్స్యగిరి ఇద్దరు యువకులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా సోమవారం వారి కుటుంబాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో డిసిసిబి ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులకు తనవంతుగా చెరొక ఇరవై వెయ్యిల చొప్పున రూ.40వేలు ఆర్థిక సహాయాన్ని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ నడిపెల్లి యాదగిరి,మాజీ ఎంపిపి మేడి నాగలక్ష్మి యాదయ్య,నిమ్మల స్వామి,భీమగోని స్వామి,యూత్ కాంగ్రెస్ నాయకులు మాధగోని రుషికేష్,మాధగోని దేవలోకం,బోయపల్లి వెంకన్న , బోయపల్లి శంకర్ బొడ్డుపల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వెంకటేష్ ఎన్నిక



**ప్రజాపక్షం/భువనగిరి :** హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం టిపిఎస్‌కె హాల్లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పనిచేస్తు వారి హక్కుల సాధన కోసం నిర్విరామంగా పనిచేస్తున్నటువంటి జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్‌ని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ తీర్మానంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందున రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీ నుండి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# ఘనంగా ఎసిపి మధుసూదన్ రెడ్డి జన్మదినం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** చౌటుప్పల్ ఎసిపి మధుసూధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారిని అఖిల భారత యాదవ్ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం నాయకులు వేణు యాదవ్, కురుమ, యాదవ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె నోటీసు అందజేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 20న జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ పాల్గొంటున్నారని సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నేతలు సోమవారం సీడీఈపవో రేఖల మమతకు సమ్మె నోటీసు అందచేశారు. దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొంటున్నారని వారు తెలిపారు. అంగన్‌వాడి టీచర్ల, ఆయాల సమస్యలతో పాటు కార్మికుల అపరిష్కృత ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని ఆరోపించారు. అంగన్‌వాడిలను నిర్వీర్యం చేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మల్లు గౌతంరెడ్డి, బొందు పార్వతి, ప్రమీల, స్వరాజ్యం, సైదమ్మ, అరుణ, రషీద, విజయలక్ష్మి , విజయ, రాధాబాయిలు పాల్గొన్నారు.



# ప్రపంచ గతిని మార్చిన మార్క్సిజం



-దోపిడీలేని సమాజ రూపశిల్పి కారల్ మార్క్స్ : బాగం
-207వ జయంతి సందర్భంగా ఘన నివాళి

**ప్రజాపక్షం/ఖమ్మం :** కారల్ మార్క్స్ ప్రతిపాదించిన మార్క్సిజం ప్రపంచ గతిని మార్చిందని ఇప్పుడు ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి పరిష్కారం మార్క్సిజమేనని పెట్టుబడిదారి సమాజం సైతం అంగీకరిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సమ సమాజం కోసం పరితపించిన కారల్ మార్క్స్ దోపిడీ లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేశారని ఆయన తెలిపారు. కారల్ మార్క్స్ 207వ జయంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో కారల్ మార్క్స్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ తెచ్చిన మహనీయుడు కారల్ మార్క్స్ అని ఆయన తెలిపారు. శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి ఒక దిక్సూచిగా మారిందన్నారు. పెట్టుబడిదారి సమాజ లక్షణాలను 150 ఏళ్ల క్రితమే తెలిపిన కారల్ మార్క్స్ దాని పతన లక్షణాలను సైతం వివరించారన్నారు. ఆర్థిక సంక్షోభంలో పెట్టుబడిదారి సమాజం కూరుకుపోతుందని, అవినీతి పెరిగిపోతుందని తద్వారా ఆ సమాజం కూలిపోతుందని కారల్ మార్క్స్ చెప్పారని పెట్టుబడిదారి సమాజంలో ఇప్పుడు ఆ లక్షణాలు కనిపిస్తున్నాయని హేమంతరావు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని ప్రస్తుతం మళ్లీ శ్రమ దోపిడీ పెరిగిపోతుందని ఆయన తెలిపారు. ప్రపంచ మానవాళి కోసం దోపిడీ లేని సమ సమాజం కోసం కారల్ మార్క్స్ కలలు కన్నారని ఆ కలలను నిజం చేసేందుకు సమరశీల పోరాటాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. శతాబ్దాలు గడిచిన మొక్కవోని మార్క్సిజం కోసం ఎర్రజెండా నీడలో సిపిఐ నేతృత్వాన బహుముఖ పోరాటాలను కొనసాగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మీనారాయణ, తాటి నిర్మల, నాన బాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, రాసాల మోహన్‌రావు, జిల్లా నాయకులు పోటు పూర్ణచందర్‌రావు, మందా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సహజ సిద్ధమైన మామిడి పండ్లను విక్రయించాలి

-మామిడి పండ్ల స్టాల్‌ను సందర్శించిన కలెక్టర్




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రైతులు, వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం నగరంలోని పెవిలియన్ మైదానంలో కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్టాల్‌లో ఉంచిన పలు రకాల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాహకులు బానోత్ లక్ష్మణ్ నాయక్ తో కలెక్టర్ ముచ్చటించారు. గత 13 ఏళ్లుగా మామిడి పండ్లను నేరుగా అమ్ముతున్నానని ముందుగా ఒకడిగా మొదలు పెట్టిన నేను 10 మందికి పని కల్పించి వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. ప్రజల నమ్మకంతో కార్బైడ్ రహిత పండ్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పలు రకాల మామిడి పండ్లను విక్రయించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ చొరవతో ప్రత్యేకంగా రోటరీనగర్‌లో మామిడి పండ్ల మార్కెట్ రావడంతో అక్కడ కూడా ఒక స్టాల్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోటరీనగర్‌లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30కు పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్‌ను నూతనంగా ఏర్పాటు చేశామన్నారు. స్టాల్‌లో రైతులు పండ్ల విక్రయం చేపట్టారని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడకు వచ్చి పండ్లు విక్రయించుకుంటారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేవిధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందన్నారు. దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటి వాటిని రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎంవి మధుసూదన్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

# సహచరుడికి బాసటగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం రెబ్బవరం జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, శస్త్ర చికిత్స చేయించుకున్న తమ సహచరుడు నోముల రవికుమార్‌కు రూ.55వేలు చెక్ అందించి బాసటగా నిలిచారు. వృత్తి రీత్యా కృష్ణా జిల్లా నందిగామలో స్థిరపడ్డ రవికుమార్ కుడి చేయి గత ఏడాది గానుగ మిల్లులో పడి, చేతి ఎముక నాలుగు చోట్ల విరగడంతో పాటు, చేతి నరాలు సైతం దెబ్బతిన్నాయి. ఈ నేపధ్యంలో అతనికి మళ్లీ శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. ఇటీవల అతని కుడిచేతి నరాలకు గాను ఏపి రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు. అందుకు గాను పెద్ద మొత్తంలోనే ఖర్చు అయింది. శస్త్ర చికిత్స చేయించుకొని కష్టాల్లో ఉన్న తమ సహచరుడికి, కొంతైనా ఆర్థిక చేయూత అందించాలనే సంకల్పంతో పదో తరగతి పూర్వ విద్యార్థులంతా కలిసి రూ.55వేలు సమకూర్చారు. అట్టి మొత్తానికి సంబంధించిన చెక్‌ను సోమవారం వైరా పట్టణంలో బాధితుడు రవికుమార్‌కు అందించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు బాధితుడి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని తామున్నామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలబోయిన నర్సింహారావు, సీనియర్ పాత్రికేయులు షేక్ ఇబ్రహీం, కస్తాల వినోదలక్ష్మి, బండారు జ్యోతి, మేడగాని కిరణ్‌కుమార్, పల్లపోతు రవికుమార్, కేసా వెంకట గురునాధం తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫాం సకాలంలో అందజేయాలి




**ప్రజాపక్షం/చింతకాని :** పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు యూనిఫాం అందజేయాలని ఎంపీడీవో చంచు శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో లక్ష్మీ దేవి గ్రామసమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ తయారు చేస్తున్న సెంటర్ ను తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, ఎంపీడీవో చంచు శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రెస్‌లు నాణ్యతగా కుట్టాలని, కొలతలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. తయారు చేసిన దుస్తులను ఎప్పటి కప్పుడు పాఠశాలలకు తరలించాలని ఐకేపి సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఈవో రామారావు, ఏపీఎం బొమ్మా శ్రీనివాసరావు, సీసీ భాస్కర్, వీవోఏ రాధామణి తదితరులు పాల్గొన్నారు.

# కాంపల్లి బాలుకు గద్దర్ ఐకాన్ అవార్డు



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మంజిల్లాకు చెందిన ప్రజా కళాకారుడు కాంపల్లి బాలుకు అలేఖ్య సంస్కృతిక సేవా సంస్థ గద్దర్ ఐకాన్ అవార్డును బహూకరించింది. ఖమ్మంజిల్లా తల్లాడ మడలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంపల్లి బాలు కవిగా, గాయకునిగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. రాష్ట్ర నలుమూలల ఆయన పాటల ప్రదర్శనలు కొనసాగాయి. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్నాటక, ఢిల్లీ, ముంబాయి లో కూడా అనేక ప్రదర్శనలు తన బృందంతో కలిసి ఇచ్చారు. సోమవారం రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సంస్కృతిక సారథి ఛైర్మన్ వెన్నెల చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో విమలక్క, వేణుగోపాలచారి, అరుణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలును పలువురు అభినందించారు.

# విద్యుత్ షాక్‌తో కోడెగిత్త మృతి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో విద్యుత్ నియంత్రిక వద్ద రక్షణ లేకపోవడం వలన మేత, తాగునీటికి వచ్చిన కోడెగిత్త ఎర్త్ వైర్ కి తాకి మృతి చెందినట్లు రైతు తిరుమల శెట్టి సీతయ్య తెలిపారు. వ్యవసాయ పనుల నిమిత్తం ఉపయోగపడే ఈ గిత్త మృతితో రైతు లబోదిబోమంటూ దుఃఖిస్తున్నాడు. ఈ విషయమై కల్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. పశువైద్యాధికారికి సమాచారం అందించిందని పోస్టుమార్టం నిమిత్తం మంగళవారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కోడే గిత్త విలువ సుమారు రూ. 70,000 వరకు ఉంటుందని రైతు వాపోయాడు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం మహిళలు ధర్నా




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన మహిళలు సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అర్హత కలిగి ఉన్నా కూడా మాకు గృహాలు మంజూరు జాబితాలో లేదని అనర్హులను ఇందిరమ్మ కమిటీ వారు ఎంపిక చేసి జాబితాలో ఉంచారని అర్హులైన పేదలమైన మేము తమను గుర్తించి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసి ఆదుకోవాలని తహశీల్దార్ పులి సాంబశివుడుకు వినతి పత్రం ఇచ్చారు. ఇందిరమ్మ కమిటీ వారు ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తూ అనర్హుల జాబితాను తప్పులు తడకలతో ఎంపిక చేసి అధికారులకు పంపించారని క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ చిన్న కోరు కొండి మహిళలు తహశీల్దార్ కు మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు జంపాల కృష్ణకుమారి, జిల్లెల్లనాగమణి, అందుబాయి, జిల్లెల్ల జ్యోతి, వెంకటమ్మ, రాములమ్మ, రెడ్డి కృష్ణవేణి, కుప్పాల సత్యవతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గన్నీ సంచులు సరఫరా చేయాలని వినతి



**ప్రజాపక్షం/వైరా:** రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు అవసరమైన గన్ని సంచులు లారీలు సకాలంలో సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు సోమవారం వైరా తహశీల్దార్ కెవి.శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన గన్ని సంచులు సకాలంలో అందించాలని, కాటా వేసిన ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే తరలించేందుకు ట్రాన్స్‌పోర్ట్‌కి లారీలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు కొనుగోలు కేంద్రాల్లో తిరిగి తమకు నచ్చిన ధాన్యం, ఎక్కువ తరుగు పేరుతో కట్టింగ్‌కు అంగీకారం తెలిపిన రైతుల ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. మరోవైపు అకాల వర్షాలతో ధాన్యం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా అధికారులు దృష్టి సారించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు సమస్యలు పరిష్కారం చేయాలని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, గుమ్మా నర్సింహారావు, రాజేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వైరా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాలు



**ప్రజాపక్షం/వైరా:** టిజిఎన్‌పిడిసిఎల్ కంపెనీ ఆదేశానుసారం వైరా సబ్ డివిజన్ స్థాయిలో వైరాలోని రైతువేదిక దగ్గర ఏడిఈ పి.కిరణ్‌కుమార్ అధ్యక్షతన భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిఈఈ బండి శ్రీనివాసరావు విద్యుత్ భద్రతా వారోత్సవాల ప్రాముఖ్యతను విద్యుత్ సిబ్బందికి తగు సూచనలు సలహాలను తెలియజేస్తూ విద్యుత్ సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు నూతన విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేసేటప్పుడు, ఇతర విద్యుత్ మరమ్మత్తులు నిర్వర్తిస్తున్నప్పుడు విద్యుత్‌శాఖ సిబ్బంది శాఖపరంగా సూచించిన అన్ని భద్రత ఉపకరణాలు కచ్చితంగా ఉపయోగించి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించాల్సిందిగా కోరారు. అదేవిధంగా వినియోగదారులు విద్యుత్ వాడకంలో ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించే విధంగా సూచనలు సలహాలను వైరా సబ్ డివిజన్ విద్యుత్‌శాఖ సిబ్బందికి, డిఈఈ బండి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఏఈ పచ్చిగళ్ళ సుందర్‌కుమార్, వైరా రూరల్ విద్యుత్‌శాఖ ఏఈ వెంకటసాయి, బోనకల్ విద్యుత్‌శాఖ ఏఈ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.